# దేవ నగర్ కాలనీలో గడప గడపకు బిజెపి జెండా

## - సంక్షేమమే మా ఎజెండా కార్యక్రమం



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఐజ లో పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో "గడప గడపకు బిజెపి జెండా -
సంక్షేమమే మా ఎజెండా" కార్యక్రమాన్ని అయిజ దేవానగర్ కాలనీలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి హాజరై దేవ నగర్ కాలనీలో ఉన్న ముఖ్య సమస్యల గురించి వార్డ్ ప్రజలతో చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఉప్పలదొడ్డి పేట బ్రిడ్జి నుండి దేవానగర్ వరకు వున్న రోడ్డు వెంట కరెంట్ స్థంబాలు లేక పోవడంతో పరిసర ప్రాంతంలోని చెట్ల పైనుండి వైరు వెళ్లడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు అడ్డంగా కరెంట్ వైర్లు వేలాడడం వల్ల వాహనదార్లకు తలిగే అవకాశం ఉందని తెలిపారు. కావున వెంటనే కరెంట్ స్థంబాలు వేసి సమస్యను తీర్చాలని బీజేపీ నాయకులకు విన్నవించుకోవడం జరిగింది. ఈ సమస్యపై స్పందించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సమస్య తీవ్రతను పై అధికారులకు తెలియపరచి సమస్య పరిష్కారని కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడి కొండ భీమ్ సేన్ రావ్, లక్ష్మనాచారి, రాజశేఖర్, పింజారి ఇబ్రహీం, మాధవ చారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా మానపాడు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయుడు సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 29 మంది ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా 7లక్షల 62 వేల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలంపూర్ నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏ.ఎన్.ఎం లను రెగ్యులర్ చేయాలి.!

## ధర్నాలతో దద్దరిల్లిన డిఎంహెచ్ఓ కార్యాలయాలు.!
## రాత పరీక్ష లేకుండ రెగ్యులర్ చేయాలని డిమాండ్.!



హనుమకొండ, నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం,ఈ.సీ.ఏ ఎన్. ఎం, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎం, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎం, హెచ్.ఆర్డి ఏఎన్ఎం లు, అన్ని రకాల ఏ.ఎన్.ఎం లను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున హనుమకొండ, వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయాల ముందు "ధర్నాలు" చేసి హనుమకొండ, వరంగల్ జిల్లాల వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్, నాయకులు జయ సుధాకర్ తెలిపారు.

వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న యాద నాయక్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు,గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తేది:02-09-2023న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండ రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యామేమిటని అన్నారు,రాష్ట్రవ్యాప్తంగాకాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే ఈ కమిటీని ఏఎన్ఎం లతో సమావేశపరిచి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని,సర్వీస్ వెయిటేజీ 50 మార్కులకు పెంచాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్ల సంఖ్యను పెంచాలని,ఎక్స్ గ్రేషియా,ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామని,మా న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల దశలవారీ ఆందోళన పోరాటాలు చేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా అనంతరం అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జే సుధాకర్, సుజాత, సరోజ, చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులు అన్ని కార్యాలయాల్లో నియమించండి



చెన్నరావుపేట నవంబర్. 25. (వుదయం న్యూస్ ప్రతినిధి ) -చెన్నారావుపేట మండల తాసిల్దార్, ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్.వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ప్రతి మండల ప్రభుత్వ కార్యాలయాలు మరియు గ్రామ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డు నియమించాలని తాసిల్దార్, ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ మాట్లాడుతూ: భారత రాజ్యాంగ బద్దమైనటువంటి సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని మరియు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల మందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని మరియు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమంచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17. అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచగలరని కోరుతున్నాము.సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖ పరమైన అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్, చెన్నారావుపేట యూత్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

# నర్సాపురం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ప్రత్యేక అధికారి.






యాదాద్రి భువనగిరి/రాజపేట నవంబర్ 25 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సోమవారం రాజాపేట మండల ప్రత్యేక అధికారి జింకల శ్యాంసుందర్, ఎంపీవో ఆవుల కిషన్ లు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు... అనంతరం విద్యార్థులకు అందించవలసిన మెనూ ప్రకారం వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

# చదరంగంలో రాణించిన చిన్నారి సింధూ



కోదాడ నవంబర్ 25(వుదయం) సూర్యాపేటలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి చదరంగం పోటీలు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో జరిగాయి. ఈ పోటీల్లో తేజ విద్యాలయలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి సింధూ శరణ్య యు 11 విభాగంలో ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించింది. విజేతగా నిలిచిన సింధూ శరణ్య మాజీ మంత్రి వర్యులు జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ అందుకోగా ప్రిన్సిపాల్ రమాదేవి చిన్నారిని అభినందించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



మెదక్, ( 2024 నవంబర్ 25 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండల పరిధిలోని అక్కన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2010-2011 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. రామాయంపేట పట్టణంలోని శ్రీకర ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమ్మేళనం సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ మధురస్మృతులను పంచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ అనుభవాలను వివరిస్తూ, పూర్వ విద్యార్థుల జీవితాలలో అక్కన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధాన్యతను ప్రస్తావించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధరాములు మాట్లాడుతూ నాటి విద్యార్థులు, నేటి విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు తమ జీవితాలలో ప్రగతిని సాధించడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు.

**- ఆకట్టుకున్న సుమలత వ్యాఖ్యానం**

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వ్యాఖ్యాతగా వ్యవహరించిన సుమలత తన మాటలతో అందరి మన్ననలు పొందారు. ఆమె చక్కటి వ్యాఖ్యానంతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమావేశంలో ఆమె వినోదాత్మక వ్యాఖ్యలు, భావోద్వేగ సంభాషణలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు.

ప్రతి అంశాన్ని సరదాగా వివరిస్తూ, చూపరులను కార్యక్రమంలో నిమగ్నం చేయడంలో సుమలత ప్రత్యేకంగా నిలిచింది.ఆమె ప్రసంగం ప్రేక్షకులను మధురస్మృతులలోకి తీసుకెళ్లడమే కాకుండా, కార్యక్రమాన్ని మరింత ఉత్సాహవంతంగా మార్చింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రామచంద్ర, పూర్ణచంద్రం, బాలయ్య, సరస్వతి, రాధిక, నారాయణ, రమేష్, శివరాజ్, విద్యార్థులు సుమలత, నవీన, శ్రీకాంత్, అనిల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్రం మానవ జీవితం ముడిపడి ఉంది



మెదక్, ( 2024 నవంబర్ 25 వుదయం ప్రతినిధి : విజ్ఞాన శాస్త్రం మానవ జీవితం తొమ్మిడిపడి ఉందని ఎస్సై సత్యనారాయణ, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హవేలీ ఘనపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సర్దన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణ, వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ సత్యనారాయణ, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జయానందు, శంకర్, వరప్రసాద్, ఇంచార్జి హెచ్ఎం పోచయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి సి ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన ర్యాలీ




హనుమకొండ, నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : భారత రాజ్యాంగ రాజ్యాంగము అమలులోకి వచ్చిన రోజు ను పురస్కరించుకొని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ 10 వ తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీని కాలేజీ నుండి కలెక్టరేట్ వరకు కలెక్టరేట్ నుండి కళాశాల వరకు 50 మంది ఎన్ సి సి క్యాండిడేట్స్ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభిస్తూ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్ రాజ్యాంగం ప్రపంచ దేశాల రాజ్యాంగాలతో పోలిస్తే చాలా పెద్ద రాజ్యాంగంగా ఉన్నదని విద్యార్థులకు తెలియజేస్తూ ఈ రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని అవగాహన కలిగించే ఉద్దేశంతోటి నిర్వహించే ఈ ర్యాలీ నీ ప్రారంభిస్తూ ఎన్ సి సి అధికారులను క్యాడేట్లడు అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అత్యున్నతమైన దృఢమైన ఒక గొప్ప రాజ్యాంగం అని దాని రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమించి భారతదేశానికి ఒక గొప్ప దిశా నిర్దేశం చేశారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పారు రాజ్యాంగం నవంబర్ 26 రోజు నా అమల్లోకి రావడం జరిగిద్దన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి ప్రసాద్, కేర్ టేకర్ నహీదా పర్వీన్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ రాజు ఇతర కళాశాల అధ్యాపకులు ఎన్ సి సి క్యాడేట్లను అభినందించారు.

# భారత రాజ్యాంగం దేశ ప్రజల స్వేచ్ఛకు దివ్య ఔషదం...

## : డాక్టర్ దాసి నాగరాజు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి.



కుత్బుల్లాపూర్, నవంబర్ 25,(వుదయం ప్రతినిధి ),స్వాతంత్ర్య భారతంలో దేశ ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి దేశ ప్రజల జీవితాల్లో వికసించి పౌరుల స్వేచ్ఛాయుత జీవనం కోసం వారి జీవితాల్లో పూల బాట వేసిన నిరుపమాన దివ్య ఔషధమే భారత రాజ్యాంగం అని దాసి నాగరాజు పేర్కొన్నారు. భిన్న భాషలు, భిన్న మతాలు, లెక్కకు మించిన కులాలు, మరెన్నో వర్గాలు వర్ణాలు కలిగిన భారతావనికి అద్భుతమైన రాజ్యాంగాన్ని నిర్మించి ఇవ్వడం ఓ సాహస ప్రక్రియ దీనిని అత్యంత చాకచక్యంతో తన మేధా సంపత్తితో భారత రాజ్యాంగం అనే కళాఖండాన్ని లిఖించి ఆమోదింపజేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే సంపూర్ణంగా దక్కుతుందని డ్రాఫ్టింగ్ కమిటీలో ఏడుగురు సభ్యులు ఉన్నప్పటికీ రాజ్యాంగ లిఖిత భారం పూర్తిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భుజస్కంధాలపై మోయవలసి వచ్చిందని రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పరిశీలన, దేశభక్తి, దేశభద్రత, దేశ సార్వభౌమాధికారం, రాజనీతి, ముందుచూపు, సమన్యాయం ప్రస్ఫుటంగా కనిపిస్తాయని తెలిపారు. దేశ ప్రజలకు శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాటి పనితీరును పర్యవేక్షిస్తుంది మన రాజ్యాంగం అని భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం ఇది 1949 నవంబర్ 26న ఆమోదించబడి 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని రాజ్యాంగం భారతదేశ ప్రజాస్వామ్యానికి బలమైన ఆదేశిక సూత్రాలను న్యాయపరమైన ఆధారాలను కల్పిస్తుందని ఇది దేశానికి సామాజిక, ఆర్థిక, ధార్మిక సమానత్వాన్ని అందించే లక్ష్యంతో రూపుదిద్దుకుందని భారత రాజ్యాంగాన్ని రచించడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో డ్రాఫ్టింగ్ కమిటీ 1947 ఆగస్టు 30వ తేదీన ఏర్పాటు అయింది. ఈ కమిటీ భారత ప్రజలకు తగిన విధానాలు, హక్కులు, విధులను ఏర్పరిచిందని రెండు సంవత్సరాలు, పదకొండు నెలలు, పద్దెనిమిది రోజులు అవిశ్రాంతంగా కృషి చేయడం వల్లనే ఇది పూర్తి చేయబడింది. భారత రాజ్యాంగం ప్రధానంగా ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులను పౌరులకు అవసరమైన స్వేచ్ఛలను నిర్ధారిస్తుంది. సమానత్వ హక్కు, స్వేచ్ఛా హక్కు, సంరక్షణ హక్కు వంటి మౌలిక హక్కులు భారత ప్రజాస్వామ్యానికి కీలక అంశాలు. పౌరుల ప్రాథమిక కర్తవ్యాలు కూడా సమాజ శ్రేయస్సుకు దోహదపడే విధంగా రూపొందించబడ్డాయి. భారత రాజ్యాంగం సమాఖ్య విధానానికి ప్రాధాన్యతనిస్తుంది. ఇది కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేకమైన అధికారాలను కల్పిస్తుంది. దేశంలోని ఐక్యతను, అఖండత్వాన్ని కాపాడే విధంగా ఈ విధానం అమల్లో ఉంది. కాలక్రమంలో రాజ్యాంగంలో అనేక సవరణలు జరిగాయి. ఈ మార్పులు సమకాలీన అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. భారత రాజ్యాంగం దేశం ఐక్యంగా ఉండేందుకు, ప్రజాస్వామ్యయుత పరిపాలన కొనసాగేందుకు పునాది రాయి. దశాబ్దాలు గడుస్తున్నా రాజ్యాంగ స్ఫూర్తి చెక్కు చెదరకుండా ఉందంటే రాజ్యాంగ నిర్మాణ మూలాలు ఎంత పటిష్టంగా ఉన్నాయో మనం అర్థం చేసుకోవాలి. ఈ రోజు భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు, రాజ్యాంగ దినోత్సవం. దీనినే సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు.ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పరిపాలనలో నిర్లక్ష్యానికి గురైన ఈ అపూర్వ ఘట్టం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో 2015 నుంచి అధికారికం గా దేశంలో ప్రతి సంవత్సరం రాజ్యాంగ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోంది..! అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క చరిత్రను చిరస్మరణీయం చేస్తూ వారు సంచరించిన ప్రాంతాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేస్తుంది. దేశ ప్రజల సౌభాగ్యం చిరకాలం వర్ధిల్లాలంటే ప్రజల కొరకు, ప్రజలచేత, ప్రజలే ఎన్నుకునే విధానం ద్వారా ఏర్పాటు అయ్యే ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే దానికి మూలమైన రాజ్యాంగం సంరక్షించబడాలి. అంబేద్కర్ కలలుగన్న నవభారత నిర్మాణం సంపూర్ణం కావాలంటే భారత రాజ్యాంగం వర్ధిల్లాలి.

# ప్రజా శ్రేయస్సు కొరకు కాటన్ సెర్చ్ : సీఐ శశిధర్ రెడ్డి



కాసిపేట నవంబర్ 25 (వుదయం విలేకరి): మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గం,, ల నుండి 8 గం,, వరకు కాసిపేట మండలంలోని మామిడిగూడెం లో కాసిపేట మందమర్రి, దేవాపూర్ రామకృష్ణాపూర్ ఎస్ ఐ లు, సిబ్బంది నార్కోటిక్ డాగ్ తో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (కార్డన్ అండ్ సెర్చ్ )నిర్వహించారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు ఈ ప్రాంతంలో ఉంటున్నారా లేదా, అపరిచిత వ్యక్తులకు ఇక్కడ ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో విచారిస్తూ ప్రతి ఒక్కరి ఆధార్ కార్డ్ గుర్తింపు కార్డ్ పరిశీలించారు దీనిలో భాగంగా ఈ ప్రాంతంలో నివసించే వారి ద్విచక్ర వాహనాలు ట్రాక్టర్ల ఆర్ సి, ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ లు చెక్ చేసి. సరైన ధ్రువ పత్రాలు నెంబర్ ప్లేట్ లు లేని 39 ద్విచక్ర వాహనాల ను గుర్తించి ఫైన్ విధించడం జరిగింది.

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను ఉద్దేశించి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గుడుంబా తయారీ అమ్మడం చేయవద్దని , సైబర్ క్రైమ్, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కొత్త చట్టాల పై అవగాహన, మూఢ నమ్మకాల పై అవగాహన కల్పించారు.

నార్కటిక్ డాగ్ సిబ్బందితో అనుమానం ఉన్న గంజాయి అమ్మే తాగే ఇళ్లను గుడుంబా తయారు చేసే ఇళ్లను చెక్ చేయడం జరిగింది అని అన్నారు అదేవిధంగా ఇటీవల కాలంలో మామిడిగూడెం లో ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు అని తెలిసి పారిశుధ్యం మీద అవగాహన కల్పించి పాలు సూచనలు చేశారు వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు

# సింగరేణి ఉద్యోగులు పాన్ కార్డుతో ఆధార్ ను అనుసంధానం చేసుకోవాలి



బెల్లంపల్లి, నవంబరు25 (వుదయం ప్రతినిధి): సింగరేణి ఉద్యోగులందరూ ఆదాయ పన్ను శాఖ నిబంధన మేరకు తమ పాన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు బెల్లంపల్లి ఏరియాలో సుమారు 15 మంది ఉద్యోగులు తమ పాన్ కార్డు ను ఆధార్ తో అనుసంధానం చేసుకోలేదన్నారు. దీని జాప్యం కొనసాగితే ఆధాయ పన్ను నిబంధన ప్రకారం అదనంగా 20 శాతంజరిమానా కూడా విధించబడుతుందన్నారు.. కావున ఉద్యోగులు వెంటనే తమ పాన్ కార్డును ఆధార్ తో అను సంధానం చేసుకోవాలని ఆయన కోరారు.

# నర్సంపేట శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో 12 వ రోజు మహా అన్నదానం.



నర్సంపేట నవంబర్ 25.(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా వచ్చిన అజ్మీర స్పందన కార్తీక్ వివాహ దినోత్సవ సందర్భంగా సబ్ రిజిస్టర్ ఖమ్మం, అక్క పెల్లి రమాదేవి సాంబయ్య శ్రావణ్ బ్రుకు, మాలోతు విజయ వెంకటేశ్వర్లు, బస్వ సాయి శ్రీ సందీప్, బానోతు శ్రీలత వెంకన్న దంపతుల కుమారుడు గౌతమ్ జన్మదిన వేడుక యాప చెట్టు తండా ఆలయంలో అర్చకులు తివారి పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం బండారుపల్లి చెంచారావు, ఆకుల ప్రభాకర్, బీరం రవీందర్ రెడ్డి, శ్రీరాం కిరణ్ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, అనంతుల రాము, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి గిరగాని దుర్గేష్ గౌడ్, సతీష్ కాట రఘు స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, దేశి రాము, శ్రీధర్, బీరం నాగిరెడ్డి దేశి సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# 7వ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ గెలుపొందిన ఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్'



న్యూఢిల్లీ, నవంబర్ 24, 2024: స్పీకింగ్ టైగర్ బుక్స్ ప్రచురించిన ఉపమన్యు ఛటర్జీ రచించిన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' అనే పుస్తకం జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ 2024 విజేతగా ప్రకటించబడింది. రూ.25 లక్షల బహుమతిని పొందింది. జేసీబీ ఇండియా ప్రధాన కార్యాలయమైన బల్లబ్‌గఢ్‌లో ఈ కార్యక్ర మం జరిగింది. 'మిర్రర్ మెల్టింగ్' పేరుతో దిల్లీ కళాకారుల ద్వయం తుక్రాల్, టాగ్రా రూపొందించిన శిల్పంతో కూడిన ప్రఖ్యాత ట్రోఫీని ఉపమన్యు ఛటర్జీకి బహుకరించారు. జేసీబీ చైర్మన్ లార్డ్ బామ్‌ఫోర్డ్ తరపున జేసీబీ ఇండియా సీఈవో ఎండీ దీపక్ శెట్టి ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దీపక్ శెట్టి మాట్లాడుతూ, "భారతీయ సాహిత్యం యొక్క భారతీయత ను వేడుక చేసుకునేందుకు లార్డ్ బామ్‌ఫోర్డ్ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ ను రూపొందించారు. సంవత్సరా లుగా ఈ అవార్డు చాలా పరిశీలనాత్మకమైన రచనలకు ఇవ్వబడింది. ఈ సంవత్సరం కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదు. మొత్తం జేసీబీ కుటుంబం తరపున ఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' కు అభినందనలు" అని అన్నారు. "ప్రాంతీయ భాషల్లోని సమకాలీన భారతీయ సాహిత్యం పాఠకులకు అందించాల్సినవి చాలా ఉన్నాయి. అధి క నాణ్యత అనువాదాలకు మద్దతు ఇవ్వడంలో, ప్రచారం చేయడంలో ప్రచురణకర్తలు కీలక పాత్ర పోషిస్తారు, తద్వారా ఈ రచనలు పాత, యువ పాఠకులకు వారి ప్రాధాన్యతలకు సరిపోయే వేదికల ద్వారా అందుబాటు లో ఉంటాయి. సాహిత్యం రాయడం, చదవడం రెండింటిలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న విధానం, ముందు ముందు మరెన్నో ఉత్తేజకరమైన పఠన అనుభవాలను వాగ్దానం చేస్తోంది" అని శెట్టి తెలిపారు.

# తుడుం దెబ్బ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనక రాజు



కాసిపేట నవంబర్ 25 (వుదయం విలేకరి): కాసిపేట మండలం లోని మద్దిమాడ గ్రామానికి చెందిన కనక రాజు ఈనెల 20 న ఉట్నూర్ లో జరిగిన ఆదివాసి హక్కుల పోరాట సమితి మహాసభల్లో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సోషల్ మీడియా వేదికగా పలువురు అభినందనలు తెలియజేశారు

# ఉయిక సంజీవ్ కి నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు.



బెజ్జూర్ నవంబర్ 25 ( వుదయం ప్రతినిధి ): కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో సోమవారం ఆదివాసీ ఉద్యమ నేత ఉయిక సంజీవ్ కి నివాళులు అర్పించి, అతని ఆత్మ శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించి ఆదివాసీ నాయకులు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొమురం భీం జిల్లా జనరల్ సెక్రటరీ అత్రం భక్కయ మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్ మరణం ఆదివాసీ ప్రజానీకానికి తీరని లోటు, అతను ఆదివాసీ సమాజానికి 30 సంవత్సరాలు సేవలు అందించారు. నిరంతరం ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతూ ఉద్యమాన్ని ఉ ధృతం చేస్తూ ముందుకు తీసుకెళ్తూ, సమస్యల గురించి అను నిత్యం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గౌరవ అధ్యక్షులు సిడం సక్కరం, ఆదివాసీ మండల అధ్యక్షులు కోరేత తిరుపతి, బెజ్జూర్ మండల సర్ మెడి కోడిపే శంకర్, ఆదివాసీ కొలవార్ బెజ్జూర్ మండల ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా అధ్యక్షులు మెడి సత్తిస్, తుడుం దెబ్బ కొమురం భీం జిల్లా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పోల్క వెంకటేష్, ఆదివాసీ నాయకులు ఎనుక శంకర్, తొర్రెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు నిధులు కేటాయించాలి

## - ఎంపిడిఓ ఖాజా మొయినుద్దీన్ కి వినతి పత్రం అందజేసిన పంచాయతీల కార్యదర్శులు



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల అయ్యే విధంగా పై అధికారులతో సంప్రదించి, సమస్యలు పరిష్కారం చేయవలసిందిగా మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపిడిఓ ఖాజా మొయినుద్దీన్ కి వినతి పత్రం అందజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన.

## - మార్కెట్ వైస్ చైర్మన్, ఏవో భోగ శ్రీనివాస్.



ఖానాపురం నవంబర్ 25 ( వుదయం ప్రతినిది): మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పక పాటించాలని తెలుపుతూ వరి ధాన్యంలో చెత్తా చెదారం పోల్లు తాలు మట్టి పెల్లలు రాళ్లు లేకుండా శుభ్రం చేయాలని, చెడిపోయిన రంగు మారిన మొలకెత్తిన పురుగు తిన్న ధాన్యం పరిపక్వం కాని ముడుచుకుపోయిన ధాన్యం లేకుండా చూసుకోవాలని,తేమ శాతం 17% కన్నా తక్కువ ఉండే విధంగా రైతులు ధాన్యాన్ని చూసుకొని అట్టి దాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువస్తే అట్టి రైతులకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ జారీ జారీ చేస్తారని అట్టి టోకెన్ ఆధారంగా కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేస్తారని మండల రైతులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, శాఖమూరి ముఖేష్ చౌదరి, కొనుగోలు ఇన్చార్జి వీరమనేని సాగర్ రావు, రైతులు వీరభద్రం, వెంకన్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలి



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమ వల్ల చుట్టూ పక్కల గ్రామ ప్రజలకు అనారోగ్య సమస్యలు, పంటలకు నష్టం, పర్యావరణ కాలుష్యం, నీటి కాలుష్యం కలుగుతుందని ఇట్టి పరిశ్రమ ను రద్దుచేయాలని గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్నారు. కనుక ఆ పరిశ్రమ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆపాలని ఆ ప్రాంత ప్రజలు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ సంపత్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

## - మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.



ఖానాపురం నవంబర్ 25 (వుదయం ప్రతినిది): మండల కేంద్రంలోని పాఖాలా రైతు మిత్ర సంఘం, బుదరావుపేట గ్రామంలో వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర బోనస్తో కలిపి రైతుల వరి ధాన్యము కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వరి ధాన్యమును కొనుగోలు చేస్తారని మండల రైతులకు మార్కెట్ వైస్ చైర్మన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాకాల రైతుమిత్ర సంఘం అధ్యక్షుడు గులాంబాబా, వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం అధ్యక్షుడు బిక్కి మురళి, కొనుగోలు ఇంచార్జి మోడెం ఎలాగౌడ్, పాకాల రైతు మిత్ర సంఘం ఉపాధ్యక్షుడు బిక్షంరెడ్డి, కోశాధికారి దేవులపల్లి నర్సింహారావు, సంఘ సభ్యులు మండలపు శ్రీనివాసరావు, వల్లెపు శ్రీను, సూడి మధుసూదనరెడ్డి, ఆలేటి వీరాస్వామి, పాటి యాదగిరి, సూడి లింగారెడ్డి, ఎడ్ల లక్షనర్సింహారెడ్డి, చలిగంటి కొమురయ్య, కుంచారపు వెంకటరెడ్డి, ఎడ్ల వాసుదేవారెడ్డి, తూడి కోటి, శ్రీను,కృష్ణారావు, ఎడ్ల సత్తిరెడ్డి, ఎడ్ల సంజీవరెడ్డి, సోమయ్య, ఓర్సు రవి, మచ్చిక అశోక్ గౌడ్, వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం సభ్యులు శ్రీను, రమేష్, ప్రభాకర్, సాగర్, ప్రశాంత్, శ్రీశైలం, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# 27న పింగిళి ప్రభుత్వ కళాశాలలో మెగా జాబ్ మేళా!

## - లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి



హనుమకొండ, నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి మహిళా కళాశాలలో నవంబర్ 27 న టి ఎస్ కే సి (తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి ప్రకటనలో తెలియజేశారు . ఈ మెగా జాబ్ మేళాలో 14 కంటే ఎక్కువ ప్రతిష్టాత్మక కంపెనీలు పాల్గొని జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తాయి ఈ మెగా జాబ్ మేళాలో పదవ తరగతి/ ఇంటర్మీడియట్ /ఐటిఐ/ డిప్లమా మరియు డిగ్రీ కలిగియుండి ఆసక్తి ఉన్న విద్యార్థులు లేదా నిరుద్యోగులు పింగిళి మహిళా కళాశాలలో 9:30 కి జాబ్ మేళా కొరకు రిజిస్టర్ చేసుకుని మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. వివరాల కొరకు తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ మెంటార్ అయినా మహమ్మద్ రఫీని ఈ ఫోన్ నెంబర్ తో 9885685383 సంప్రదించవచ్చును.

# మృతురాలు భౌతిక కాయాన్ని పూలమాల వేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి నవంబర్ 25 ( వుదయం ప్రతినిధి ) :ఊకల్ గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫ్యాక్స్ రాయపర్తి అధ్యక్షులు కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటలక్ష్మి హన్మకొండ లో వారి స్వగృహం లో గుండె పోటుతో మరణించగా వారి పార్థివా దేహానికి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి పూస మధు మాజీ డైరెక్టర్ కుందూరు యాదగిరి రెడ్డి, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక చివరి సోమవారం కోటగుళ్లలో భక్తుల కోలాహలం

## -ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తహసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి దంపతులు .





నవంబర్ 25 భూపాలపల్లి (వుదయం ప్రతినిది): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలోకార్తీకమాసం చివరి సోమవారం కోట గుళ్లకు భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించగా తాసిల్దార్ అంబటి రజిత, సిసిఎస్ ఎస్ఐ మచ్చ సుచరిత సాంబమూర్తి దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నందీశ్వరుడు తులసి కోట, నాగదేవుని వద్ద దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు. రుద్రాభిషేకం అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం తాసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి సుచరిత దంపతులకు అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎమ్మెల్యే ను కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు రాయికల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతనంగా రిజిస్ట్రేషన్ చేయగా అట్టి సంఘానికి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులకు ఆయుష్మాన్ భారత్ కార్డులను ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పరిదిలో ఆయుష్మాన్ భారత్ పథకంలో హాస్పటల్ సంఖ్యను పెంచుదామని సంఘం భవనానికి తన వంతుగా నిదులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు వెంకట నర్సయ్య కార్యదర్శి తాటిపాముల నర్సయ్య కోశాధికారి జోగ మీనయ్య తదితరులు పాల్గొన్నారు

## 15 పథకాలతో కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) కాంటినెంటల్ షోటోకన్ కరాటే దు ఇండియా (సీ ఏస్ కే ఐ) ఆధ్వర్యంలో అల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ సీనియర్ సినీ హీరో రేబెల్ స్టార్ కృష్ణం రాజు మెమోరియల్ కప్ - 2024 పోటీల్లో నవంబర్ 22, 23, 24 వ తేదిల్లో 3 రోజుల పాటు కరీంనగర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం లో కటా అండ్ కుమ్మితే క్యాటగిరిలో ఒక్కొక్క క్యాటగిరిలో ఒక్కో ఏజ్ అండ్ వెయిట్ క్యాటగిరి లో హోరా హోరీ పోటీల్లో పలు జిల్లాలతో రాష్ట్రాలతో పోటీ పడి కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు వివిధ ఏజ్ వెయిట్ కేటగిరీ లో అత్యున్నత ప్రతిభ చూపి మొత్తం 15 పతకాలు సాధించి కోరుట్ల కే వన్నె తెచ్చారు కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు కటా కుమ్మితె విభాగంలో దీక్షిత్ కటా విభాగంలో ఒక బంగారు పథకం అండ్ కుమ్మిటే విభాగంలో ఒక బంగారు పథకం నిశాంత్ కటా విభాగంలో ఒక బంగారు పథకం అండ్ కుమ్మిటే విభాగంలో ఒక బంగారు పథకం హర్షిణి - కటా విభాగంలో ఒక బంగారు పథకం అండ్ కుమ్మిటే విభాగంలో ఒక బంగారు పథకం చరణ్ - కటా విభాగంలో ఒక బంగారు పథకం అండ్ కుమ్మిటే విభాగంలో ఒక వెండి పథకం శంకర్ కటా విభాగంలో ఒక బంగారు పథకం అండ్ కుమ్మిటే విభాగంలో ఒక కాంస్య పథకం బన్ శిధర్ కటా విభాగంలో ఒక బంగారు పథకం మహర్షి కటా విభాగంలో ఒక వెండి పథకం అండ్ కుమ్మిటే విభాగంలో ఒక వెండి పథకం హర్షిత్ కటా విభాగంలో ఒక వెండి పథకం విశ్వనాథ్ కుమ్మిటే విభాగంలో ఒక వెండి పథకం మొత్తం 15 పథకాలు సాధించి కోరుట్ల పట్టణానికే వన్నె తెచ్చారు ఈపథకాలు సాధించి నందుకు కోచ్ అల్లే రమేష్ చాలా గర్వ పడుతున్నారు ఈ పథకాలు టోర్నమెంట్ ఆర్గనైజర్ ఈ శ్రీనివాస్ తెలంగాణ చీఫ్ కే వసంత్ కుమార్ ల చేతుల మీదుగా అందుకున్నారు ఈపథకాలు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు కోచ్ అల్లే రమేష్ ని అభినందించారు

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి....

-మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పన...
-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు...



మెట్ పల్లి నవంబర్ 25 (వుదయం విలేఖరి) మెట్‌పల్లి పట్టణంలోని ముస్లిం మైనారిటీ కి సంబంధించిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కోరారు ఈ మేరకు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు మెట్ పల్లి మా ర్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి మంత్రి శ్రీధర్ బ ాబు కు వినతి పత్రం అందజేశారు మెట్‌పల్లి పట్టణంలోని పేద ముస్లిం మైనారిటి షాదిఖానా 2005 కాంగ్రెస్ హయంలో మంజూరు అయినది కానీ ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదని సగం పని జరిగి అసంపూర్ణంగా ఉన్నదని కాంట్రాక్టర్ కు బిల్లు రాకపోవడంతో నిర్మాణ పనులు జరగడం లేవని ఉర్దూ మీడియం హైస్కూల్ నిర్మాణం మధ్యలో నిలిచి పోయిందని ఉర్దూ మీడియం కు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉండడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడని పెండింగ్ బిల్లులను మంజూరు చేసి ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేసినట్లు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కాంగ్రెస్ నాయకులు కూన రాకేష్ గిరి మహబూబ్ కాంగ్రెస్ పార్టీ ఖత్తర్ సెల్ అధ్యక్షులు కారం మారుతి గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ 93వ జయంతి సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతిని పురస్కరించుకొని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదారాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సంఘ సేవకులు రక్తదాన సంధాన కర్త ప్రాణదాత కటుకం గణేష్ కు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డు ను అందించి సత్కరించారు ఈసందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏస్ సరోజనమ్మ సినీ నటుడు నరేన్ తేజ్ పలువురు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ఉమ్మడి ఉత్తర తెలంగాణ జిల్లాలలో రక్తదానం పై కటుకం గణేష్ యువతలో విస్తృత అవగాహన కల్పించి వేలాది మంది రక్త దాతలను స్వచ్ఛంధ రక్త దాతలుగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలు స్వచ్ఛంధ రక్తదాతలచే రక్తదాన సంధాన కర్తగా నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వారు పేర్కొన్నారు ఇది వరకే పలు రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన గణేష్ కు అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డు అందించడం తమ సంస్థకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు గణేష్ ఆధ్వర్యంలో మరిన్ని సమాజహిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయనకు తమ లాంటి స్వచ్ఛంధ సంస్థలు వెన్నుదన్నుగా ఉంటాయని వారు తెలిపారు అనంతరం అవార్డు గ్రహీత కటుకం గణేష్ మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డు కు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేయడం సంతృప్తిని అందించిందని రక్తదానం పై తాను మరిన్ని విస్తృత కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకున్నానని తనకు సహకరిస్తున్న స్వచ్ఛంధ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్



మెట్ పల్లి నవంబర్ 25 (వుదయం విలేఖరి) రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానించారు సోమవారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆయన నివాసంలో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు తో కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకానికి కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అద్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా నాయకులు కూన రాకేష్ గిరి మహబూబ్ కాంగ్రెస్ పార్టీ ఖత్తర్ సెల్ అధ్యక్షులు కారం మారుతి గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## యోగా ఇన్ స్ట్రక్టర్ గా కస్తూరి శ్రీలేఖ నియామకం...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన కస్తూరి శ్రీలేఖ యోగా ఇన్ స్ట్రక్టర్ గా నియమితులైనట్లు ఆయుష్ విభాగం అధికారులు వినీత రహమద్ అలీ శ్రీనివాస్ లు అపాయింట్మెంట్ ఆర్డర్ ను అందజేశారు అయిలాపూర్ ఆయుష్ ఆరోగ్య కేంద్రంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం కావున అయిలాపూర్ పరిసర ప్రాంత ప్రజలు ఉచిత యోగ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నామన్నారు యోగ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు అయిలాపూర్ ఆయుష్ విభాగం ఆరోగ్య కేంద్రంలో సంప్రదించగలరని యోగా ఇన్స్ట్రక్టర్ కస్తూరి శ్రీలేఖ తెలిపారు మరిన్ని వివరాలకు 9291415939 నెంబర్ లో సంప్రదించగలరు

## శివాలయ గుడి నిర్మాణానికి శంకుస్థాపన...

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి నవంబర్ 25 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి శివాలయ గుడి నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ని ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరించాలి...


-ప్రజావాణి ఫిర్యాదులు :35
-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిన్తా వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ బిఎస్ లత (రెవెన్యూ ) అదనపు కలెక్టర్ (ఏసిఎల్బి) గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ స్వీకరించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబందిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీదారునికి తెలియజేయాలన్నారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తోపాటు అదనపు కలెక్టర్ బిఎస్ లత రెవెన్యూ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవోలు మధు సుధన్ ఎన్ శ్రీనివాస్ జివాకర్ కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు డిఆర్డిఏ రఘు వరణ్ వివిధ సంబందిత జిల్లా అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ సాధారణ సమావేశం...

-13 అంశాలకు సభ్యుల ఆమోదం...
-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మున్సిపల్ సాధన సమావేశం సోమవారం మున్సిపల్ సమావేశం మందిరంలో చైర్పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు ఇట్టి సమావేశానికి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు ఇట్టి సమావేశంలో 13 అంశాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంపై కౌన్సిలర్లు దృష్టి సారించాలని ఏ సమస్య ఉన్న కౌన్సిల్ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు కమిషనర్ మోహన్ పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) వృద్ధులు ధైర్యం కోల్పోవద్దని ఆరోగ్యంగా ఉండాలని ఏదైనా సమస్యలు తలెత్తితే వృద్ధుల సంఘాన్ని ఆశ్రయించాలని కోరారు ఆదివారం వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల కమిటీ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు దుప్పట్లు కప్పి పండ్లు ఫలాలు పంపిణీ చేసి పేదలను సన్మానం చేశారు ప్రభుత్వం ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వృద్ధుల సంరక్షణ చట్టాలు ఉన్నాయని స్థానిక ఆర్డిఓ లకు సమస్యపై దరఖాస్తు చేసినట్లయితే వారికి పూర్తి న్యాయం జరుగుతుందన్నారు వృద్ధులకు సహకరించుటకు మా రుద్ర సంక్షేమ సంఘం ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహకరిస్తామని వారు కోరారు ఈసమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ కౌన్సిలర్ ఓబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్న విశ్వనాథం అధ్యక్షులు రాసకొండ పెద్ద దేవయ్య ఎండి సత్తార్ రాణమ్మ అశోక్ షికారి గంగాధర్ ఎండి మౌలానా చింత భూమేశ్వర్ గోపం లక్ష్మీనారాయణ కొక్కుల గంగాధర్ సదుబత్తుల శ్రీహరి కవి రచయిత రాస భూమయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ...

-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ టిఆర్ నగర్ 47 48వ వార్డులలో 25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 45 ఏండ్ల క్రితం ఏర్పడ్డది టిఆర్ నగర్ కాలనీ టిఆర్ నగర్ లో తాగు నీరు సమస్య లేకుండా చేశాం టిఆర్ నగర్ లో 250 మందికి డబల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు చేశామని 120 మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు టిఆర్ నగర్ ను జగిత్యాల మున్సిపల్ లో కలపడం వల్లనే నేడు కోట్ల లో నిదులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జగిత్యాల నియోజకవర్గానికి 29 పల్లె దవాఖానాలు మంజూరు అయ్యాయనీ మెడికల్ కాలేజి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు తో జగిత్యాల విద్య వైద్యానికి హబ్ గా మారనుందన్నారు జగిత్యాల పట్టణంలో న్యాక్ తో మాటు స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ స్కిల్ యూనివర్శిటీ కి అనుసంధానం చేయటం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు జగిత్యాల పట్టణంలో ప్రతి ఇంటికి తాగు నీరు సదుపాయం కల్పిస్తామని అన్ని కుల మత వర్గ తేడా లేకుండా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల అభివృద్ధి కి సహకారం అందిస్తారన్నారు విమర్శించే నాయకులు ముందు వారి నియోజకవర్గాలలో డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం ఎందుకు చేపట్టలేదు చెప్పాలన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కమిషనర్ చిరంజీవి కౌన్సిలర్లు చాంద్ పాషా దేవేందర్ నాయక్ ఏఈ శరన్ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తా....

-100 కోట్లతో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను చెలిగల్ లో ఏర్పాటు కు కృషి చేస్తా...
-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం అర్బన్ మండలానికి చెందిన 148 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 37 లక్షల రూపాయల విలువ గల చెక్కులను 49 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 49 లక్షల 5 వేల రూపాయల చెక్కులను జగిత్యాల పొన్నాల గార్డెన్స్ లో పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని 100 కోట్లతో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను చలిగల్ లో ఏర్పాటుకు కృషి చేస్తానని ఏకకాలంలో 18 వేల కోట్లతో రైతు రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు సాంకేతిక కారణాలతో కొందరి రుణ మాఫీ కాలేదని తప్పనిసరి గా రుణ మాఫీ పూర్తి చేస్తామన్నారు అందరికీ అన్నీ వేళలా అందుబాటులో ఉంటామని జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దామోదర్ రావు పాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు మాజీ పాక్స్ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ సర్పంచులు ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్ గొడిసెల గంగాధర్ మాజీ సర్పంచులు ఎంపీటీసీ లు ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలన

-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేదీ 25 11 2024 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించచిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో 10 రోజుల జైలు శిక్ష...

కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 10 రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ తీర్పునిచ్చారు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణ విద్యనగర్ కి చెందిన నజీర్ ఉస్మాన్ షేఖ్ అనే వ్యక్తి మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో కేసు నమోదు చేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి అతనికి 10 రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం సూచించారు

# కేంద్రం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి...

–పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని పాత పెన్షన్ పథకం ను పునరుద్ధరణకు పీ ఎఫ్ ఆర్ డి ఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుపై సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఈ నెల 20 నుంచి డిసెంబర్ 26 వరకు కొనసాగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ భృతిగా ప్రతి నెల పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ప్రధాన మంత్రి కేంద్ర ఆర్థిక మంత్రి లకు పోస్టు కార్డుల ద్వారా వినతులు రాసి పంపిస్తున్నామన్నారు ఢిల్లీ వెళ్లి పలు మార్లు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి పెన్షనర్లకు ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు టీ పెన్షనర్స్ జిల్లా శాఖ కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు సహాయ అధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి దిండిగాల విఠల్ పి అశోక్ రావు సత్యనారాయణ ఉప్పుగళ్ల మురళీధర్ ఎండి యాకూబ్ కండ్లే గంగాధర్ సౌదరి దుబ్బేశం పబ్బా శివానందం రాజ్ మోహన్ వివిధ మండలాల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఆలయాల అభివృద్ధిక సమాజంలోని ప్రజలు పెద్దలు దాతలు ముందుకు రావాలి...

–స్థానిక రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధి జరగాలి...
–కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్



మెట్ పల్లి నవంబర్ 25 (వుదయం విలేఖరి) మెట్ పల్లి కోదండ రామాలయ అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎస్సారెస్పీ ప్రాంతంలో నిర్మితమై స్థానిక ప్రజలకు అందుబాటులో కొలువై ఉన్న కోనేటి రాయుడు శ్రీ కోదండ రామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయాల యొక్క అభివృద్ధి కమిటీని నేడు సోమవారం ఈఈ నారాయణ రెడ్డి అనుమతులతో ప్రకటించారు ఇట్టి కార్యవర్గంలో అధ్యక్షులుగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గౌరవాధ్యక్షులుగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జువ్వాడి నర్సింగరావు లు ఉంటారని తెలిపారు గత 50 సంవత్సరాల నుంచి ఆచారంగా పద్ధతిగా వస్తున్న పరంపరలో స్థానిక ఎమ్మెల్యేగా ఆలయ అధ్యక్షునిగా తాను ఉంటానన్నారు ఆలయ అభివృద్ధి కోసం ఎస్సారెస్పీ అధికారులు మెట్ పల్లి గ్రామం లోని పెద్దల తో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రజల ఆకాంక్షల మేరకు పునరుద్ధరించుకోవల్సిన అవసరం ఉందన్నారు ఈ ఆలయం గత కొంత కాలంగా ఎంతోమంది భక్తులకు కోరిన కోరికలకు తీర్చే కొంగు బంగారమై ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిలుతోందనని విశ్వసించారు పేరు ప్రతిష్టలకు రాగద్వేషాలకు రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఆలయాలు అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు అలాంటి ప్రశాంతమైన ఆలయాల ప్రాముఖ్యత నేటి సమాజానికి భక్తులకు అవసరమని ఎమ్మెల్యే సంజయ్ కోరారు భక్తులకు మెరుగైనటువంటి సేవల కోసం కొత్త కమిటీ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో త్వరలోనే సమావేశమై చర్చించి ఆలయ సాంప్రదాయాలకు అభివృద్ధికి ప్రతిరూపంగా ఉంటామని సభ్యులతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రతిజ్ఞ చేస్తానని తెలిపారు

# పద్మశాలి యువత ఆధ్వర్యంలో మేఘా ఉచిత వైద్య శిబిరం...

–వైద్య శిబిరంలో సుమారు 500 మంది పట్టణ ప్రజలు...

కోరుట్ల నవంబర్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత ఆధ్వర్యంలో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపవైద్యాధికారి డిప్యూటీ (డిఎంహెచ్ఓ) నీలం శ్రీనివాస్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ చలికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధులనుండి కాపాడుకోవాలని డెంగ్యూ చికెన్ గున్యా విష జ్వరాల బారిన పడకుండా దోమలు నివసించే నీటి నిలువలు ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చలికాలంలో దమ్ము దగ్గు వ్యాధులు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలకు అవసరమయ్యే ఉచిత వైద్య శిబిరం యువత ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డబ్బు సంపాదించడం వెంట పడకుండా ఆరోగ్యం కూడా కాపాడుకోవాలన్నారు మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మిట్టపల్లి రాజేష్ డాక్టర్ సంతోష్ కుమార్ డాక్టర్ మధు శ్రీ లు ఇలాంటి వైద్య శిబిరాల్లో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని యువత ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం హర్షనీయమన్నారు ఈ కార్యక్రమంలో



పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం పెండం గణేష్ పోపా అధ్యక్షులు అందే శివప్రసాద్ పద్మశాలి నాయకులు ముల్క ప్రసాద్ యువతా కార్యవర్గం బండి సురేష్ చింతకింది ప్రేమ్ రాడం మహేందర్ రుద్ర విగ్నేష్ కట్కం శివ గాజంగి వినయ్ పద్మశాలి సంఘ కార్యవర్గం బండి రవికుమార్ గోసికొండ కుమారస్వామి అందే రాజ్ కుమార్ రుద్ర సురేష్ పడాల గణేష్ ఎక్కల్ దేవి రాంచంద్రం నల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మాలలు సింహ గర్జనకు లక్షలాది తరలిరావాలి...

–ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) వచ్చే నెల 1వ తేదీన హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జనకు జిల్లాలోని మాలలు లక్షలాదిగా తరలి రావాలని మాలల ఆత్మగౌరవం రాజ్యాంగ రక్షణ కొరకు మాలలంతా ఏకమై ఐకమత్యంతో పోరాడాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్ పిలుపునిచ్చారు సోమవారం కోరుట్ల రూరల్ మండలం పైడిమడుగులో మాల సంఘం భవనంలో మాలల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా కాయితి శంకర్ హాజరయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మాలలు చాలా వివక్షకు గురౌతున్నారన్నారని నేటికి మాలలకు రాజ్యాంగ ఫలాలను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు మాలల హక్కుల ఆత్మగౌరవం కోసం రాజ్యాంగ పరిరక్షణ మాలల హక్కుల కోసం డిసెంబర్ 1 తేదిన హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభలో లక్షలాదిగా స్వచ్ఛంగా మాలలు హాజరై మాలల సత్తా చాటాలని కోరారు అనంతరం మాల సంఘ సభ్యులతో కలిసి సింహ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో ఎస్సీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెట్టు దాస్ మాల మహానాడు నాయకులు లక్ష్మతి మ్యాకల శ్రీనివాస్ దుంపల రవి కిషన్ దారి నర్సయ్య జలెంధర్ గంగరాజం మహిళలు తదితరులు పాల్గొన్నారు

# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సన్మానం...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తో కలిసి సన్మానించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ వెంకట గిరి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకున్న బత్తుల నరేష్...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) నూతన న్యాయవాదిగా ఉత్తీర్ణులై బార్ అసోసియేషన్ లో సభ్యత్వం పొందిన బహుజన నాయకులు బత్తుల నరేష్ కి కోరుట్ల నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘాల తరఫున చిరు సత్కారం చేశారు బత్తుల నరేష్ మాట్లాడుతూ నేను ఇంతకాలం సమాజ సేవకునిగా అంబేద్కర్ సంఘ సభ్యులకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ ముందుండి నడిచానని ఇప్పుడు న్యాయవాద వృత్తిలో కూడా బడుగు బలహీన వర్గాల అందరికీ అందుబాటులో ఉంటారని త్వరలోనే గ్రామాలలో నివసించే బడుగు బలహీన వర్గాలు నిరక్షరాస్యులు న్యాయ పరమైన హక్కులను ఎలాపొందాలో తెలియజేసేలా అవగాహన సదస్సులు పెడతారని మునుముందు ఎలాంటి న్యాయ పోరాటానికైనా సిద్ధంగా ఉంటానని తెలిపారు ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు బట్టు శేఖర్ బత్తుల భరత్ తలారి ఆనందం బోరిగాం మహేష్ దాసరి నవీన్ జక్కం భూమేష్ ఎన్నెం రమేష్ బత్తుల నరేష్ (చిన్న ) తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన...

–వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల నవంబర్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 15వ వార్డు భీముని దుబ్బ లో గల సాయి జీనియస్ హైస్కూల్ లో ఆదివారం స్థానిక వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల మధు దంపతుల ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణుల చే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు విచ్చేసి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఇట్టి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మెడికవర్ ఆసుపత్రి గుండె సంబంధిత వైద్యులు జనరల్ సర్జన్ డాక్టర్ హర్షిత్ బృందంచే దాదాపు 300 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి అందులో 200 మందికి బిపి షుగర్ ఈసీజీ 2డికో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు వార్డులో మరిన్ని వైద్య శిబిరాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు ఇట్టి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఈకార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ అడేపు కమల మధు దంపతులతో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నాట్య పోటీలో బహుమతి సాధించిన షణ్ముఖి...

కోరుట్ల నవంబర్ 24 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆదివారం జరిగిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 2024 పురస్కారాలు



నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మెట్పల్లి పట్టణానికి చెందిన భోగ కిరణ్ కుమార్ రిషిక దంపతుల కుమార్తె షణ్ముఖ తన నాట్య ప్రతిభను కనబరిచి బహుమతిని గెలుపొందారు ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు తదితరులు చిన్నారి షణ్ముఖకు అభినందనలు తెలియజేశారు


# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి కి పరామర్శ



యాదాద్రి భువనగిరి / గుండాల : నవంబర్ వుదయం ప్రతినిధి : మండలంలోని నూనెగూడెం గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి తండ్రి అండెం కొండల్ రెడ్డి ఇటీవల మరణించడంతో సోమవారం అండెం సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తండ్రి చిత్ర పటానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా దరఖాస్తుల ఆహ్వానం...

–నూతన మీ సేవల ఏర్పాటు కొరకు దరఖాస్తుల ఆహ్వానం...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా భీమారం (01), జగిత్యాల (రూరల్) (01), సారంగాపూర్ (01) మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ (01) గ్రామ పంచాయతీ పరిధి లో నూతనంగా ఏర్పాటు చేయాల్సిన మొత్తం (04) మీసేవా కేంద్రములకు, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించుట కొరకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు సంబంధించిన వివరాలు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన గోపాల్ రెడ్డి



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ముద్దం రాము తండ్రి ముద్దం గంగారం మృతి చెందడంతో సోమవారం రాముని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి ఈ పరామర్శలు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి తో పాటు కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకోవాలి

–మా గ్రామం నుండి తప్పించి వేరే వారిని కేటాయించండి
–కలెక్టర్ కు పిర్యాదు చేసిన గ్రామ యువకులు

అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం లోని తుపత్రాల గ్రామ హెడ్ మాస్టర్ రవీంద్ర విధులను సరిగా నిర్వహించడం లేదని, ఆయనపై తగు చర్యలు తీసుకొని మా గ్రామం నుండి బదిలీ చేయాలని గ్రామ యువకులు ప్రజావాణీలో ఫిర్యాదు చేశారు. పోయిన వారంలో టీచర్లు లేకుండా విద్యార్థులు ప్రార్థన చేయడం విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడం జరిగింది. ఈ విషయమై నాగేష్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడిని బెదిరించడం జరిగిందని తెలుపుతూ ప్రజావాణీలో ఫిర్యాదు చేయడం జరిగింది. పాఠశాలలోని క్రీడా సామాగ్రి కూడా సిటీ పాడు లోని గెలాక్సీ పాఠశాలకు తీసుకొనివెళ్లాడని ఆరోపిస్తున్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు వస్తే వాటిని సొంత పనులకు ఉపయోగించాడని గ్రామస్తులు ఆరోపించారు. పాఠశాలలో వారానికి రెండు, మూడు రోజులు మోటివేషన్ క్లాస్సెస్ నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు.కావున ఇటువంటి ఉపాధ్యాయుడు మా పాఠశాలకు అవసరం



లేదని, ఆయనను బదిలీ చేసి వేరే వారిని కేటాయించాలని కోరుతూ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మండల విద్యాధికారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇటువంటివి జరుగు తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# పెన్షనర్లకు సమాచారం...

కోరుట్ల నవంబర్ 24 (వుదయం ప్రతినిధి) పదవీ విరమణ చెందిన ప్రభుత్వ పెన్షనర్ల నవంబర్ 2024 మాస పెన్షన్ వివరాలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు నవంబర్ 2024 మాస పెన్షన్ చెల్లింపు 2 డిసెంబర్ 2024 నాడు జమ అవుతాయి జమ అయిన పెన్షన్ లో దిగువ విషయాలు కలసి వుంటాయి పెరిగిన కొత్త డిఆర్ ఏ26.39 ఈ నెల నుంచి ప్రారంభం పిఆర్సి బకాయిల ముప్పై అయిదు కిస్తు (35/36) కలిపి వస్తుంది ఇంటీరియం రిలీఫ్ 5 శాతం అక్టోబర్ 2023 నుండి నగదు గా జమ అవుతుంది డిఆర్ బకాయిల పదునేడవ కిస్తు (17/17) ఈ పెన్షన్ లో కలిపి వస్తుంది మెడికల్ అలవెన్స్ 600 జమ అవుతుంది వార్షిక పెన్షన్ 7,50,000 ఆ పైన పొందే పెన్షనర్లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్నును మార్చి 2024 నుండి ప్రతి నెలా 12 నెలల వరకు (ఫిబ్రవరి 2025 వరకు) న్యూ ట్యాక్స్ రెజిమ్ (కొత్త పద్ధతి) లో మినహాయిస్తున్నారు ఆ మేరకు పెన్షన్ తగ్గే అవకాశం ఉంటుందని పీఆర్సీ బకాయిలు మరో నెలలో డిఆర్ బకాయిలు ఈ నెలతో పూర్తి అవుతాయి ఆ తదుపరి ఆ మేరకు పెన్షన్ తగ్గుతుందని హరి అశోక్ కుమార్ వివరించారు

